క్లుప్తంగా

ఆయుర్వేద వైద్య శిబిరం



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో శనివారం ఆయుర్వేద వైద్యశాల పడకల్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు ఆయుర్వేద వైద్యాధికారిణి లలిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయుష్ విభాగం కరదీపికలను ఆవిష్కరించారు. సర్పంచ్ విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయికరాజు, ఆయుష్ సిబ్బంది వరలక్ష్మీ, గౌతమ్‌రాజ్, ఆశవర్కర్ అనురాధ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన రాజేశ్వర్



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను శనివారం రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

నియామకం..



ఖలీల్‌వాడి: రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్‌గా మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన గంగాధర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

వివేకానందకు ఘన నివాళి



ఖలీల్‌వాడి: అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని మోపాల్ మండలం మంచిప్ప గ్రామంలో శనివారం యువజన సంఘాల సభ్యులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జై భారత్ అధ్యక్షుడు సాయిరాం, సర్పంచ్ సిద్ధార్థ, వీడీసీ అధ్యక్షుడు నవీన్, ఉప సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాం, మాజీ ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారం



ఖలీల్‌వాడి: నగరంలోని వర్ని చౌరస్తా, గాజుల పేట్, బోయిగల్లి ఏరియాలో శనివారం తెలుగు దేశంపార్టీ నాయకులు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పి కేసీఆర్‌ను ఇంటికి సాగనంపాలన్నారు. నాయకులు కల్లెడ గంగన్న, శంకర్, నవతె నర్సయ్య, అశోక్, హరీష్, అతీక్, సాయిలు, రవి పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

రుద్రూర్: వర్ని మండలం సత్యనారాయణ పురం గ్రామపంచాయతీ కార్మికులపై పాలకవర్గం వేధింపులు మాని, వారిని విధుల్లో తీసుకోవాలని కోటగిరి మండల జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు జాకీర్ హుస్సేన్, సాయిలు డిమాండ్ చేశారు. కోటగిరిలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులను విధుల్లో తీసుకోకపోతే 'చలో వర్ని' కార్యక్రమం చేపట్టి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు పోశెట్టి, బ్రహ్మం, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బోధన్: పట్టణంలోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శివ సేన పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌతంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఇందిరమ్మ కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. మురుగుకాలువలు, రోడ్లు లేవని, సరైన మంచి నీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు భూమయ్య, మధుబాబు, రవికిరణ్, నర్సింలు, విజయ్, నరేందర్ పాల్గొన్నారు.

పనులు నాసిరకం.. నిధులు నీళ్లపాలు

- కొన్ని రోజులకే దెబ్బతిన్న రోడ్లు
- నగరవాసుల ఇక్కట్లు



చంద్రశేఖర్‌కాలనీలో కంకర తేలిన రోడ్డు



ఎల్లమ్మగుట్టకు వెళ్లే బీటీ రోడ్డుపై గుంతలు

నిజామాబాద్‌నాగారం: నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి రూ. కోట్లలో నిధులు వెచ్చించి, ప్రభుత్వం పనులు చేపడుతోంది. కానీ కొంతమంది అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడటంతో కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేపట్టారు. దీంతో నిర్మించిన కొన్ని రోజులకే రోడ్లు ధ్వంసమవుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని ఏ రోడ్లను చూసినా, గుంతలు, గతుకులే దర్శనమిస్తున్నాయి. దీంతో నగర ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని కప్పిపుచ్చుకోవడానికి పాలకవర్గం తూతూమంత్రంగా మరమ్మతులు చేపడుతున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలోని 60 డివిజన్‌లలో రోడ్లు వేస్తున్నారు. ప్రధాన రహదారులే కాకుండా, కాలనీల్లో గల్లీ రోడ్లు సైతం బీటీ, సీసీ రోడ్లు నిర్మించారు. కానీ ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్ల స్థితిగతులు బయటపడుతున్నాయి. ప్రస్తుతం నగరంలో సీసీ రోడ్లు 1.5కిలోమీటర్లు, బీటీరోడ్లు 8.3కిలోమీటర్లు, మట్టి రోడ్లు 18కిలోమీటర్లతో పాటు రెండు కల్వర్టులు దెబ్బతిన్నాయి. రోడ్డు నిర్మాణంలో అధికారులు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు కమీషన్‌లకు కక్కుర్తి పడడంతో రోడ్లలో నాసిరకం బట్టబయలైందని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. నగరంలోని ఎల్లమ్మగుట్ట, కంఠేశ్వర్, చంద్రశేఖర్‌కాలనీ, వినాయక్ నగర్, సాయినగర్, ఖలీల్‌వాడీ, ప్రధాన రహదారుల్లో గుంతలు ఏర్పడ్డాయి.

కమిషనర్ దృష్టిపెట్టాలి..

మున్సిపల్ కమిషనర్ మంద మకరందు నగరంలో ఉన్న రోడ్ల స్థితిగతులపై ఒక్కసారి దృష్టి పెడితే చాలు ఇట్టే తెలిసిపోతుందని నగర ప్రజలు కోరుతున్నారు. నగరంలో ప్రధాన రహదారులతో పాటు, కాలనీల్లో వేసిన సీసీ, బీటీ రోడ్లలో నాణ్యత లేకుండా పనులు చేపట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. మరీ కమిషనర్ దృష్టి పెడుతారో లేదో వేచి చూడాలి మరీ!

బుల్లెట్ ర్యాలీని జయప్రదం చేయాలి



బుల్లెట్ ర్యాలీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రోటరీ సభ్యులు

నిజామాబాద్ సిటీ: నగరంలో నేడు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బుల్లెట్ ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని క్లబ్ ఇన్‌చార్జి అధ్యక్షుడు రాజ్‌కుమార్ సుబేదార్ తెలిపారు. శనివారం నగరంలోని ఖిల్లారోడ్డు రోటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శాంతి సామరస్యం పెంపొందించాలని ఉద్దేశంతో ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ముబారక్‌నగర్‌లో వనిల్ ఆటోమోటివ్స్ రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూం నుంచి ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జితేంద్ర మలాని, కార్యక్రమ కార్యనిర్వహణ అధికారులు దర్శన్‌సింగ్ సోకి, గురుప్రీత్ సింగ్, ఆకుల అశోక్, శ్యామ్ అగర్వాల్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం





నగరంలో జెండాను ఎగురవేస్తున్న సంఘ నాయకులు.. డిచ్‌పల్లి మండల కేంద్రంలో..

నిజామాబాద్‌అర్బన్: నగరంలో శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ దినోత్సవం ఘనంగ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జెండాను జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం ఆవిష్కరించి, మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. నాయకులు కార్యదర్శి కుశాల్, గణేష్, అరవింద్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి దినేష్ ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. నాయకులు నవీన్, నితిన్, రాహుల్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఫ్యాక్టరీని తెరిపిస్తాం

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి
- ఎన్డీఎస్ఎల్ కార్మికుల దీక్షకు మద్దతు



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

బోధన్: రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే మూతపడిన నిజాంషుగర్స్‌ను తెరిపించి నడిపిస్తామని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కెప్టెన్‌కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 8వ రోజు కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి, కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపారు. టీపీసీసీ ప్రతినిధులు తాహెర్‌బిన్ హందాన్, గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, హరికాంత్ చారి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఖాజాఫయాజుద్దీన్, బాస్కర్, రాజేందర్ గుప్తా,కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలి..

రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని అమ్దాపూర్, ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్‌తండా గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. కాంగ్రెస్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. అలాగే పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

శాకాహారం ఆరోగ్యదాయకం

బోధన్: శాకాహారం ఆరోగ్యదాయకమని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ అంబాసిడర్స్ అప్పల నాయుడు, కమలాకుమారి అధ్వర్యంలో 2కే రన్, అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా 2కే రన్‌ను ఏసీపీ జెండా ఊపి ప్రారంభించారు. రన్‌లో పాల్గొన్న విద్యార్థులకు టీషర్టు, అల్పాహారం అందించారు. సమావేశంలో ఆర్డీవో, ఏసీపీలు మాట్లాడారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు సాంబిరెడ్డి, యోగమాస్టర్ విశ్వనాథ్,మాధవీ, లయన్స్ క్లబ్ ప్రతినిధి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. తల్లీదండ్రులు తమ పిల్లలకు శాకాహార భోజనం, ధ్యానం ,సరైన జీవన విధానాన్ని నేర్పిస్తే ఎలాంటి ఒత్తిళ్లతో ఆత్మహత్యలు చేసుకోకుండా స్ఫూర్తి దాయకంగా జీవిస్తారని నిర్వాహకులు సూచించారు. మానసిక స్థిరత్వం కలిగి ఉంటారని పేర్కొన్నారు. అలాంటి సమాజ నిర్మాణమే వెజిటేరియన్ మూవ్‌మెంట్ లక్ష్యమని తెలిపారు.



బోధన్‌లో శాకాహార 2కే రన్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

దంతవైద్యశిబిరం



ఖలీల్‌వాడి: నగరంలోని ఖలీల్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం డా.శ్రీను నాయక్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. వైద్యం బృందం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఖలీల్‌వాడి: నగరంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారం జిల్లా ఆయుష్ అధికారి రమణమోహన్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వర్షకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వార్డెన్ బాలకృష్ణ, ఆయుష్ ఫార్మసిస్టులు ఉమాప్రసాద్, పాల్‌రాజ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాట్‌పల్లి నాగేష్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల్లో శనివారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, ఎంపీటీసీ నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, రవి, రమేష్, బాలయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

పేకాడుతున్న 12మంది అరెస్టు

నిజామాబాద్ సిటీ: నగరంలోని మారుతినగర్‌లోగల ఓ ఇంట్లో పేకాటాడుతున్న 12 మందిని పట్టుకుని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ వెంకట్ నారాయణ శనివారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులకు దాడులు చేశారు. సీఐ వెంకట నారాయణ, ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది పేకాడుతున్న వారిని పట్టుకున్నారు. వారి నుంచి రూ. 69,200, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఆయుధాలు

ఆర్మూర్‌టౌన్: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ఆయుధమని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శనివారం ప్రభుత్వ శాఖల అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి పట్టణంలో పర్యటించారు. పలు కాలనీలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిరాయత్‌నగర్‌లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గంగపుత్ర సంఘానికి చెందిన 500 కుటుంబాలు జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రజక సంఘం సభ్యులు తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కేనని తీర్మానం చేశారు. రూ.30కోట్లతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధిలకు భూమి పూజ చేశారు. అనంతరం ఆర్పీలకు గొడుగులు పంపిణీ చేశారు.

డిపాజిట్ రాకుండా ఓడిస్తాం..

పెర్కిట్(ఆర్మూర్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్ ఆర్మూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే డిపాజిట్ రాకుండా ఓడిస్తామని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో శనివారం పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీ ఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పసుపు బోర్డు తెస్తానని ఎన్నికల్లో గెలిచిన ఎంపీ అర్వింద్, రైతులను ముంచిన నయవంచకుడన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

బీసీ బంధు అన్ని ఉప కులాలకు ఇవ్వాలి



తెయూలో మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ

తెయూ(డిచ్‌పల్లి): బీసీ బంధు పథకాన్ని బీసీలలోని అన్ని ఉపకులాలకు వర్తింపజేయాలని, రూ.10లక్షలకు పెంచాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో బీసీ బంధు పథకం అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది బీఆర్ఎస్ అమలు చేస్తున్న పక్కా బీసీ రాజకీయ పథకమని ఆరోపించారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం నటిస్తోందని విమర్శించారు. సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్, సూర్య, గణేష్, శివకుమార్ పాల్గొన్నారు.

మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తేవాలి



మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

సిరికొండ: అన్నదాతలు పండించే పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్‌లో చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం సంఘం సమావేశం నిర్వహించారు. భూమయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. వర్షాలకు పంటలు దెబ్బతిని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, సహాయ కార్యదర్శి కాలర్‌మార్క్స్, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, భూమేష్, ఎల్లయ్య, కృష్ణ, గంగారెడ్డి, గులాం హుస్సేన్ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి



ధర్నా చేస్తున్న బీఎస్పీ కార్యకర్తలు

నిజామాబాద్‌నాగారం: గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సత్యాగ్రహ దీక్షను చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నిజామాబాద్‌లో శనివారం బీఎస్పీ నాయకులు సత్యాగ్రహదీక్షతోపాటు రాస్తారోకో చేపట్టారు. అర్బన్ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు బీఎస్పీ అండగా ఉంటుందన్నారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయకుంటే విద్యార్థులను, నిరుద్యోగులను, కార్మికులను, మేధావులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.

మొక్కల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: హరితహారం కార్యక్రమంలో భాగంగా నగరంలోని పద్మనగర్‌లో కార్పొరేటర్ మల్లేష్‌యాదవ్ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులున్నారు.

పశువులకు టీకాలు



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో శనివారం పశులకు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు నట్టల నివారణ మందులను, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఉపసర్పంచ్ సత్యానంద్, వీడీసీ చైర్మన్ నాగరాజు, సిబ్బంది శ్రీనివాస్, సతీష్, మమత, మౌనిక పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,900	వెండి (కిలో)	74,700
22 క్యారెట్స్	56,147	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	50	80	గాజరుగడ్డ	30	50
బెండకాయ	25	40	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	35	50	దోసకాయ	20	30
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40

స్క్రీన్-2 గద్దర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30

స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.00,4.20,7.30 10.40 -ఉస్తాద్(తెలుగు)-1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గదర్-2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30

స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00

స్క్రీన్-3 ఓఎంజీ-2(హిందీ)-12.30 బ్రో(తెలుగు)-3.50 గదర్-2(హిందీ)- 6.45 10.20

స్క్రీన్-4 రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహాని(హిందీ)- 12.05 ఓఎంజీ-2(హిందీ)-3.40,10.15 ఉస్తాద్(తెలుగు)7.00

దేవి బ్రో (తెలుగు)

నటరాజ్ గదర్-2(హిందీ)

లలితామహల్ భోళా శంకర్(తెలుగు)

విజయ్ జైలర్(తెలుగు)